# RK అగ్ని న్యూస్

The Power Of Truth
9441533080 - 8309890844
అక్టోబర్ : 30 సోమవారం సంపుటి : 27 సంచిక : 239




## జయహో నాగార్జున...
## జయ జయహో జగనన్న...!

2లో

- 2 వేల కోట్ల రూపాయల తో అభివృద్ధి పనులు

## నన్ను నాయకునిగా తీర్చిదిద్దింది ఏబీవీపీ నే

- ఏబీవీపీ అమృతోత్సవ వేడుకల్లో మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు




7లో



RK అగ్నిన్యూస్ The Power Of Truth
30 సోమవారం,అక్టోబర్ 2023

## మొదటి పేజీ తరువాయి

### జయహో నాగార్జున... జయ జయహో జగనన్న...!

(అగ్ని ప్రతినిధి, మార్కాపురం)

మార్కాపురం ఎమ్మెల్యే కేపీ నాగార్జున రెడ్డి... అనుకున్న పనిని సాధించడం లో ఘటికులు. నాలుగున్నర సంవత్సరాల పాలనలో నమ్మశక్యం కాని అభివృద్ధి చేశారు.. చేస్తున్నారు...రాష్ట్ర ప్రభుత్వం ఒక వైపు సంక్షేమ పథకాలు అమలు చేస్తూ.., మరోవైపు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టింది. నియోజకవర్గాల వారీగా అభివృద్ధి కార్యక్రమాలకు కోట్లరూపాయల నిధులను వెచ్చించింది.మార్కాపురం నియోజకవర్గంలో దాదాపు 2000 కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే శ్రీకారం చుట్టారు. వాటిలో కొన్ని కార్యరూపం దాలుస్తుండగా, మరికొన్ని ప్రారంభానికి దగ్గరలో ఉన్నాయి. మార్కాపురం ప్రాంతానికి మెడికల్ కాలేజీ ఓ మణిహారంగా చెప్పుకోవచ్చు. కాలేజీని సాధించడంలో, కాలేజీకి స్థలం కేటాయించడంలో మార్కాపురం ఎమ్మెల్యే తీసుకొన్న చొరవ అంతా ఇంతా కాదు. వాటర్ గ్రిడ్, సచివాలయ భవన నిర్మాణాలు,సాగర్ నీటి సరఫరా వ్యవస్థ ఇలా అనేక అభివృద్ధి కార్యక్రమాలు ఆయన విజయ విహారంలో భాగాలు. మెడికల్ కాలేజీ భవనాల నిర్మాణం చకచకా సాగుతోంది. 475 కోట్ల రూపాయల వ్యయం తో మెడికల్ కాలేజీ నిర్మాణాలు వేగవంతంగా జరుగుతున్నాయి. మార్కాపురానికి సాగర్ నీరు అందించే ప్రాజెక్టుకు 22 కోట్ల రూపాయలు, పొదిలి ఇరిగేషన్ ప్రాజెక్టు కోసం 50 కోట్ల రూపాయలు, మార్కాపురం అర్బన్ హెల్త్ సెంటర్ నిర్మాణానికి 80 లక్షలు, షాది ఖానా కోసం రెండు కోట్ల రూపాయలు, పొదిలిలో ప్రధాన రహదారి కాలువలతో కలిపి 11 కోట్ల రూపాయలు,అంబేద్కర్ భవన్ కోసం 50 లక్షల రూపాయలు కేటాయించారు.అలాగే బీసీ భవన్ కోసం 50 లక్షలు, గ్రామీణ నీటిపారుదల శాఖ సంబంధించి పనుల కోసం ఏడు కోట్ల రూపాయలు, జిల్లా పరిషత్ నిధులు మూడు కోట్ల రూపాయలు, ఎంపీ గ్రాంట్ నుంచి రెండు కోట్ల రూపాయలు, మూడు ఎలక్ట్రికల్ సబ్ స్టేషన్ కోసం పది కోట్ల రూపాయలు, నియోజకవర్గంలో దేవాలయాల అభివృద్ధి కోసం 3.5 కోట్ల రూపాయలు, పంచాయతీరాజ్ పరిధిలోని సిసి రోడ్ల కోసం 20 లక్షల రూపాయలను కేటాయించారు. మార్కాపురం మున్సిపాలిటీకి సంబంధించి దాదాపు 40 కోట్ల రూపాయలతో గత నాలుగున్నర సంవత్సరాలుగా అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారు. పొదిలి మున్సిపాలిటీలో 10 కోట్ల రూపాయలతో పనులు సిద్ధమయ్యాయి. కొనకనమిట్ల పిహెచ్సికి 100 కోట్లు, పొదిలి క్లస్టర్ హెల్త్ సెంటర్కు రెండు కోట్లు,జిల్లా హాస్పిటల్ కోసం 14 కోట్ల రూపాయలను కేటాయించారు. అలాగే పిహెచ్సి రివిటేషన్ కోసం రెండు కోట్ల రూపాయలు, ఇంటెక్ వెల్ ప్రోగ్రాం కోసం 160 కోట్ల రూపాయలు,వాటర్ గ్రిడ్ కోసం 600 కోట్ల రూపాయలతో అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్మాణం చేసేందుకు రంగం సిద్ధం చేశారు. నాడు నేడు కింద పాఠశాల భవనాలను 60 కోట్ల రూపాయలతో నిర్మాణం చేయడం దాదాపు పూర్తయింది. సచివాలయ భవనాలు 80 కోట్ల రూపాయలతో పూర్తి చేసి,ఇప్పటికే చాలా భవనాలలో కార్యకలాపాలు నిర్వహిస్తున్నారు.అమృత్ పథకం కింద రెండు కోట్ల రూపాయలతో కార్యక్రమాలు, అదేవిధంగా మార్కాపురం పట్టణంలో 60 కోట్ల రూపాయలతో అభివృద్ధి కార్యక్రమాలు, పొదిలిలో 57 కోట్ల రూపాయలతో అభివృద్ధి కార్యక్రమాలు, ఆర్ అండ్ బి వర్క్స్ కి దాదాపు 22 కోట్ల రూపాయలతో అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టారు.మొత్తం మీద సుమారు 2000 కోట్ల రూపాయల నిధులను నియోజకవర్గ అభివృద్ధిలో కేటాయించేందుకు ఎమ్మెల్యే కేపీ నాగార్జున రెడ్డి విశేషంగా కృషి చేశారు. జగనన్న కాలనీలలో దాదాపు 16 వేల గృహాల నిర్మాణాలు చకచకా సాగుతున్నాయి. సచివాలయ భవనాలు, ఆర్ బి కే భవనాలు,జగనన్న కాలనీలో నిర్మాణాలతో అభివృద్ధి మార్కాపురం నియోజకవర్గంలో ముందుకు సాగుతోంది. వాటర్ గ్రిడ్, మెడికల్ కాలేజీలు మార్కాపురానికి ప్రత్యేకంగా వన్నె తెచ్చే విధంగా ఉన్నాయి. ఇలా కోట్ల రూపాయలతో అభివృద్ధి కార్యక్రమాలు,అనేక సంక్షేమ పథకాలతో రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం ముందుకు సాగుతుండగా..,మార్కాపురం నియోజకవర్గంలో ఎమ్మెల్యే కేపీ నాగార్జున రెడ్డి ఆధ్వర్యంలో అభివృద్ధి,సంక్షేమం పరుగులు పెడుతున్న దృశ్యాలు ప్రజలు కల్లారా చూస్తున్నారు.



### గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో

## దూసుకుపోతున్న ఎమ్మెల్యే







### - అవ్వ తాతలతో పలకరింపులు సంక్షేమ పథకాలములపై ఆరా

అగ్ని న్యూస్, మార్కాపురం:రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం మార్కాపురం నియోజకవర్గంలో దిగ్విజయంగా కొనసాగుతుంది. ఎమ్మెల్యే కేపీ నాగార్జున రెడ్డి గ్రామంలోని ప్రతి ఇంటికి వెళ్లి సంక్షేమ పథకాల బుక్లెట్లను అందిస్తూ, రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల కార్యక్రమాలను ప్రజలకు వివరిస్తూ ముందుకు సాగుతున్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి సంక్షేమమే లక్ష్యంగా ప్రతి పేదవానికి సంక్షేమ ఫలాలు నేరుగా ఉండాలని ఉద్దేశంతో సచివాలయ వ్యవస్థ ద్వారా పనిచేస్తున్నారని పేర్కొన్నారు.గడపగడపలో ప్రజా సమస్యలు తెలుసుకుంటూ వాటి పరిష్కారం కోసం వెంటనే అధికారులకు సూచనలిస్తూ ఎమ్మెల్యే చర్యలు చేపడుతున్నారు.ప్రభుత్వ సంక్షేమ పథకాల బుక్లెట్లను ప్రజలకు అందిస్తూ, సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నతీరు అడిగి తెలుసుకున్నారు.గ్రామ గ్రామాన, గడపగడప లో మహిళలకు సంక్షేమ పథకాలను వివరిస్తూ, సమస్యలు పరిష్కరిస్తూ నేనున్నానని భరోసా ఇస్తూ ఎమ్మెల్యే కె.పి నాగార్జున రెడ్డి చేపట్టిన గడపగడపకు కార్యక్రమం మార్కాపురంలో అట్టహాసంగా సాగుతుండడం విశేషం.

## జగనన్న సురక్ష పేద ప్రజలకు రక్ష

### - ఎమ్మెల్యే కేపీ






అగ్ని న్యూస్,మార్కాపురం: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమానికి ప్రజలనుంచి విశేషమైన ఆదరణ లభిస్తోంది అని మార్కాపురం ఎమ్మెల్యే కేపీ నాగార్జున రెడ్డి అన్నారు. ఆయన అగ్ని న్యూస్ తో మాట్లాడుతూ, జగనన్న సురక్ష పథకంలో పేద ప్రజలకు అన్ని పరీక్షలు చేసి మందులు ఉచితంగా అందజేయడం జరుగుతుందని తెలియజేశారు. జగనన్న సురక్ష ద్వారా పేద ప్రజలకు న్యాయం జరుగుతుందని ఆయన తెలిపారు. అనేక రకాల పరీక్షలు నిర్వహించి, ఉచితంగా మందులు పంపిణీ చేస్తారు అని అన్నారు. వైద్యులే ప్రజల వద్దకు వెళ్ళి, వైద్య పరీక్షలు నిర్వహించి, అవసరమైతే శస్త్ర చికిత్సలు నిర్వహిస్తారని తెలిపారు.నాణ్యమైన మందులు అందచేస్తారు అని అన్నారు.ప్రజలు ఆరోగ్య సురక్ష కార్యక్రమానికి బాగా కనెక్ట్ అయ్యారని తెలిపారు.

# ఆలయ అభివృద్ధి పై ప్రత్యేక దృష్టి సాధించిన ఎమ్మెల్యే కె.పి







అగ్ని న్యూస్, మార్కాపురం:మార్కాపురం ఇలవేల్పు శ్రీ లక్ష్మీ చెన్న కేశవ స్వామి వారి ఆలయ అభివృద్ధి పనులపై ఎమ్మెల్యే కేపీ నాగార్జున రెడ్డి ప్రత్యేక దృష్టి సారించారు. ఆలయ కమిటీ చైర్మన్ పెనుగొండ కేశవరావు నేతృత్వంలో ధర్మకర్తలు ,ఇతర పట్టణ ప్రముఖుల ఆర్థిక సహకారంతో ఆలయ అభివృద్ధి కొనసాగుతుంది. ఆలయం నాలుగు దిశలలో నాలుగు గోపురం నిర్మాణానికి ఎమ్మెల్యే కె.పి కంకణం కట్టుకున్నారు. దీనితో గోపురం నిర్మాణాలు శరవేగంగా సాగుతున్నాయి. మార్కాపురంలో బ్రహ్మోత్సవాల నిర్వహణలో తనదైన శైలిని ప్రదర్శించిన ఎమ్మెల్యే రథసప్తమి ఉత్సవాలను కూడా అంతే దీటుగా నిర్వహించారు. గోపురం నిర్మాణాలను అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తూ భక్తుల మన్ననలను కూడా పోందుతున్నారు. ఆలయ ప్రాంగణంలోని రంగనాయక మండపాన్ని నూతనంగా నిర్మిస్తూ, అలాగే గోపుర నిర్మాణ శైలి లో ప్రత్యేకతలు చూపిస్తూ ఎమ్మెల్యే తీసుకున్న చొరవ ప్రజల నుంచి మంచి స్పందన వచ్చింది.

# ఆర్టీసీ డ్రైవర్ల పై దాడి హేయమైన చర్య



### - దాడికి పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి


అగ్ని న్యూస్, మార్కాపురం: ప్రయాణికులను సురక్షితంగా గమ్యస్థానానికి చేర్చే ఆర్టీసీ డ్రైవర్ల పై దాడికి పాల్పడడం హేయమైన చర్యని ఆర్టీసీ డ్రైవర్ సంఘ నాయకులు ధ్వజమెత్తారు. నెల్లూరు జిల్లా కావలిలో ఆర్టీసీ డ్రైవర్ పై చేసిన దాడిని ఖండిస్తూ మార్కాపురం ఆర్టీసీ డిపో నందు జేఏసీ, ఎన్ ఎం యూ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు ధర్నా నిర్వహించారు. ప్రజల కోసం నిరంతరం కృషి చేస్తూ ప్రయాణికులను సురక్షితంగా గమ్యస్థానానికి చేరవేసే ఆర్టీసీ డ్రైవర్ల పై దాడి చేయడం సరైన పద్ధతి కాదని ధ్వజమెత్తారు. ఆర్టీసీ డ్రైవర్ల పై దాడికి దిగితే సహించేది లేదని, కావలిలో రాజాసింగ్ పై దాడికి పాల్పడిన వారిపై కఠినచర్యలు తీసుకొని కఠినంగా శిక్షించే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని హెచ్చరించారు. రాజాసింగ్ పై జరిగినటువంటి దాడులు పునరావృతం కాకుండా ప్రభుత్వం కొత్త చట్టం తీసుకొచ్చి డ్రైవర్లకు భరోసా కల్పించాలని కోరారు. ఇలాంటి దాడులు మళ్లీ పునరావృతం అయితే ప్రభుత్వమే బాధ్యత వహించవలసి వస్తుందని వారు హెచ్చరించారు. రాజాసింగ్ పై దాడికి పాల్పడిన వ్యక్తులను కఠినంగా శిక్షించి రాజా సింగ్ కు తగిన న్యాయం చేయాలని కోరారు. ఈ ధర్నా నందు డిపో అధ్యక్షులు వెంకటేశ్వర్లు, ఎన్ఎంఈ కార్యదర్శి కాశయ్య, జోనల్ సహాయ కార్యదర్శి శాస్త్రి, రీజినల్ నాయకులు భాషా హుస్సేన్, ఎన్ఎంయు నాయకులు భాష, హుస్సేన్, పాలంకయ్య, హుస్సేన్, షెక్షావలి, వివిధ సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

# ట్రాఫిక్ పై దృష్టి పెట్టిన

### ఎస్ఐ కోటేశ్వరరావు




అగ్ని న్యూస్, మార్కాపురం: పట్టణంలోని కంభం బస్టాండ్ సెంటర్ నుంచి శ్రీనివాస హాల్ వరకు నిత్యం సాయంత్రం నాలుగు గంటల నుంచి ట్రాఫిక్ తో ఇబ్బంది పడుతున్న ప్రజల కష్టాలను తెలుసుకొని ట్రాఫిక్ నియంత్రణ కోసం మార్కాపురం పట్టణ ఎస్ఐ కోటేశ్వరరావు దృష్టి సారించారు.ఆయన తన సిబ్బందితో కలిసి నడుచుకుంటూ ఎక్కువగా ఎక్కడ ట్రాఫిక్ ఏర్పడుతుందో, ఆ ప్రాంతాలలో వ్యాపారం చేసుకుంటున్న వ్యక్తులకు, రోడ్లపై వాహనాలు పార్క్ చేసి ఎటో వెళ్లిపోతున్న వ్యక్తులకు కౌన్సిలింగ్ ఇచ్చారు.ట్రాఫిక్ అంతరాయం కలిగిస్తే భారీ చలానా, కఠినమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. వ్యాపారస్తులు వారి వద్దకు వచ్చే కస్టమర్ల కోసం వారి షాపులముందు కచ్చితంగా పార్కింగ్ ఏర్పాటు చేసుకోవాలని,రోడ్డుమీదికి వాహనాలు నిలపకుండా చూసుకోవాలి అని సూచించారు. ఈ విధంగా టౌన్ ఎస్ఐ ట్రాఫిక్ పై దృష్టి సారించడం పట్ల స్థానికులు అభినందనలు తెలిపారు. ప్రతిరోజు ఒక ఏరియాను సెలెక్ట్ చేసుకుని ఈ విధంగా చేస్తే మార్కాపురంలో కొంత ట్రాఫిక్కుని కంట్రోల్ చేసిన వారు అవుతారని ప్రజలు ఆనందం వ్యక్తం చేశారు.




HAPPY BIRTHDAY
రైతుబాంధవునిగా పేరుగాంచి
రైతుల అభివృద్ధికి నిరంతరం
కృషిచేస్తున్న మా యువశాసన సభ్యులు
శ్రీ కుందురు నాగార్జున రెడ్డి గారికి
జన్మదిన శుభాకాంక్షలు
Happy Birthday
MLA SIR
వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ
మార్కాపురం నియోజకవర్గం


Happy Birthday to YOU!
October
30
విద్యాదికుడు, ప్రజాసంక్షేమమే ధ్యేయంగా అహర్నిషలు
పరితపిస్తున్న మా డైనమిక్ లీడర్ మార్కాపురం శాసనసభ్యులు
శ్రీ కుందురు నాగార్జున రెడ్డి గారికి
జన్మదిన శుభాకాంక్షలు
YSRCP
శ్రీ మిర్జా షంషేర్ అలీ బేగ్ ఛైర్మన్
ఏ 1 గ్లోబల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇంజనీరింగ్ ఇ టెక్నాలజీ, మార్కాపురం
వై.ఎస్.ఆర్. కాంగ్రెస్ పార్టీ రాష్ట్రకార్యదర్శి
శ్రీ మేడా బద్రినాథ్
Director : A.P. MSME Development Corporation


Happy Birthday to you!
October 30
విద్యాధికుడు,
ప్రజాసంక్షేమమే ధ్యేయంగా
అహర్నిషలు
పరితపిస్తున్న మా డైనమిక్ లీడర్
మార్కాపురం శాసనసభ్యులు
శ్రీ కుందురు నాగార్జున రెడ్డి గారికి
జన్మదిన శుభాకాంక్షలు
శ్రీ వాలిచెర్ల కేశవరావు
చైర్మన్
శ్రీ మార్కండేశ్వర స్వామి దేవస్థానం - మార్కాపురం
శ్రీ పెనుగొండ కేశవరావు
ట్రస్ట్‌బోర్డు చైర్మన్
శ్రీ లక్ష్మీచెన్నకేశవస్వామి దేవస్థానం - మార్కాపురం
శ్రీ గొలమారి శ్రీనివాసరెడ్డి, చైర్మన్
వ్యవసాయి మార్కెట్ కమిటి
మార్కాపురం

# ప్రజాసేవకులు కామ్రేడ్ పూల సుబ్బయ్య

## - కామ్రేడ్ పూల సుబ్బయ్య విగ్రహాన్ని ఆవిష్కరించిన ఎమ్మెల్యే అన్నా




అగ్ని న్యూస్, కంభం: ప్రజా సేవకులు,వెలిగొండ ప్రాజెక్టు స్ఫూర్తి ప్రధాత,అణగారిన వర్గాల ఆశాజ్యోతి,మాజీ ఎమ్మెల్యే కామ్రేడ్ పూల సుబ్బయ్య అని గిద్దలూరు శాసనసభ్యులు అన్నా రాంబాబు అన్నారు. ఆదివారం కంభం మండలం తురిమెల్ల హైస్కూల్ ఆవరణలో నూతనముగా ఏర్పాటు చేసిన స్వర్గీయ కామ్రేడ్ పూల సుబ్బయ్య విగ్రహావిష్కరణ కార్యక్రమంలో గిద్దలూరు ఎమ్మెల్యే అన్నా రాంబాబు పాల్గొని విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అన్నా మాట్లాడుతూ గిద్దలూరు నియోజకవర్గ ప్రజలకు ఎనలేని సేవలు అందించి ప్రజా సేవకులుగా పేరు పొందారన్నారు. నికర జలాలను ఎత్తు పల్లాలకు చేర్చాలనే దృఢ సంకల్పంతో వెలిగొండ ప్రాజెక్టు స్ఫూర్తి ప్రదాతగా నిలిచి పోయారన్నారు. సమ సమాజ స్థాపనకు కృషి చేసిన సామ్యవాది,గిరిపుత్రుల బ్రతుకుల్లో వెలుగులు నింపిన సూర్యుడు,ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రములో మూడు పర్యాయలు శాసన సభ్యులుగా సేవలు అందించారన్నారు. అనంతరం స్వర్గీయ కామ్రేడ్ పూల సుబ్బయ్య విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ముందుగా పలువురునాయకులు ఎమ్మెల్యే అన్నాను ఘనముగా సన్మానించి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో కామ్రేడ్ పూల సుబ్బయ్య కుటుంబ సభ్యులు, డాక్టర్ కందుల గౌతమ్ నాగిరెడ్డి, మిత్రులు, ఉపాధ్యాయులు, పలువురు వైసీపీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

---

# అమరవీరుల స్మృతి వనానికి మన మట్టి

## - ఢిల్లీకి మట్టిని పంపిన బిజెపి నాయకులు

అగ్ని న్యూస్, మార్కాపురం: భారత దేశ రాజధాని న్యూఢిల్లీలో అమరవీరుల స్మృతి వనం నిర్మాణాలు చకచకా సాగుతున్నాయి. దేశం నలుమూలల నుండి మన మట్టి మన నీరు పేరుతో మట్టిని సేకరించి స్మృతి వనంలో కలిపేందుకు కేంద్ర ప్రభుత్వం ముమ్మర ఏర్పాట్లు చేసింది. కార్యక్రమంలో భాగంగా మార్కాపురం పట్టణంలో భారతీయ జనతా పార్టీ నాయకులు మట్టిని సేకరించి పార్టీ ప్రతినిధుల ద్వారా ఢిల్లీకి ఆ మట్టిని పంపించారు. శనివారం రాత్రి పట్టణంలోని గడియార స్తంభం సెంటర్లో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో బిజెపి మార్కాపురం నియోజకవర్గ ఇన్చార్జి కృష్ణారావు మాట్లాడుతూ దేశంలోని అన్ని ప్రాంతాల మట్టి, స్మృతి వనంలో ఉండే విధంగా కేంద్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుందన్నారు. పవిత్రమైన స్మృతి వనం అన్ని ప్రాంతాల మట్టితో మమేకమవుతుందన్నారు. మార్కాపురం ప్రాంతంలో కార్యక్రమాన్ని దిగ్విజయంగా నిర్వహించి మట్టిని ఢిల్లీకి పంపించడం చాలా సంతోషంగా ఉందని తెలిపారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు పైడిమర్రి శ్రీనివాసరావు, మద్దెల లక్ష్మి, బొంతల కృష్ణ , పైడిమర్రి రామచంద్ర రావు, సైకం శివ ప్రసాద్ రెడ్డి, వలి తదితరులు పాల్గొన్నారు.



---

# ఎస్వీకే నిలయం నూతన కమిటీ ఎన్నిక



అగ్ని న్యూస్,మార్కాపురం

125 సంవత్సరాల ఘన చరిత్ర కలిగిన శ్రీ కొప్పురపు వెంకటకృష్ణ నిలయం (రీడింగ్ రూమ్) సొసైటీకి నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. నిలయం సర్వ సభ్య సమావేశం ఆదివారం రీడింగ్‌రూమ్ ఆవరణలో జరిగింది. అధ్యక్షులుగా డాక్టర్ ఇమ్మడిశెట్టి బాల సుబ్బారావు (ఐబిఎస్ఆర్), కార్యదర్శిగా గుంటకు సుబ్బారెడ్డి, ఉపాధ్యక్షులుగా శాసనాల వీరబ్రహ్మం, సహాయ కార్యదర్శిగా ఎం రామ్మోహన్, కోశాధికారిగా పి మల్లికార్జున రావు లు ఎన్నికయ్యారు. ఈ ఎన్నికల ప్రక్రియ కార్యక్రమానికి ఎన్నికల అధికారులుగా ఎస్ వి కె పి డిగ్రీ కళాశాల విశ్రాంత ప్రిన్సిపాల్ బి. డేవిడ్ స్టోన్, చిదా శ్రీనివాస మల్లికార్జున రావు లు వ్యవహరించారు. ఈ సందర్భంగా నూతన కమిటీని పలువురు ప్రముఖులు అభినందించారు.

RK అగ్ని న్యూస్ The Power Of Truth




## మొదటి పేజీ తరువాయి

## నన్ను నాయకునిగా తీర్చిదిద్దింది ఏబీవీపీ నే

అగ్ని న్యూస్,విజయవాడ: నాకు సమాజాన్ని పరిచయం చేసి, నాకు నాయకత్వ లక్షణాలు నేర్పింది ఏబీవీపీ అని, కబడ్డీ మీద మోజు తోనే ఆరెస్సెస్ లో చేరాను అని భారత మాజీ ఉప రాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్య నాయుడు అన్నారు. ఆదివారం విజయవాడ సమీపంలోని గన్నవరం వద్ద కల స్వర్ణ భారతి ట్రస్ట్ లో ఏబీవీపీ ఆధ్వర్యంలో నిర్వహించిన 75 సంవత్సరాల అమృతోత్సవ వేడుకల్లో ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాకు మిమ్మల్ని చూస్తుంటే పాత రోజులు గుర్తుకు వస్తున్నాయి. నా పుట్టిన సంవత్సరం... ఏబీవీపీ పుట్టిన సంవత్సరం ఒక్కటే. చిన్న వయసు లో కబడ్డీ ఆడటం కోసం ఆరెస్సెస్ శాఖకు వెళ్ళాను. ఏబీవీపీ లో పనిచేయడం అదృష్టంగా భావిస్తున్నాను అని అన్నారు. కీ.శే. పిరాట్ల వెంకటేశ్వర రావు తో కలిసి రాష్ట్రం లో పర్యటించాను, దీనితో ఉమ్మడి రాష్ట్రంలో సామాజిక పరిస్థితులు అర్ధంచేసుకున్న అని అన్నారు.నాకు నాయకత్వ లక్షణాలు నేర్పింది ఏబీవీపీ. దేశం పట్ల అవగాహన, భక్తి పెంచుకోవడం వల్లనే నేను దేశం లో ఉన్నత స్థితి కి చేరుకోగలిగాను. భారత దేశం విశ్వగురువు అని కీర్తించాము, విదేశీ రచయితలు కూడా కీర్తించారు.విదేశీ పాలనలో మగ్గిన మనం...ఇప్పుడు విశ్వగురువు గా ఎదుగుతున్నాం. ఇప్పుడు నేను రాజకీయాలలో లేను.. అయితే నా ఈ ఉన్నత స్థితికి కారణం బీజేపీ. ఉపరాష్ట్రపతి గా వెళుతున్న సమయంలో నాకు ఇష్టమైన బీజేపీ ని వదిలి వెళ్ళాల్సి వచ్చినందుకు చాలా బాధపడ్డాను. ప్రతి వ్యక్తి సూర్యోదయం కన్న ముందు నిద్రలేచి, వ్యాయామం, ఆటలు ఆడటం అలవాటు చేసుకోవాలి అని అన్నారు. కబడ్డీ మీద మోజు తోనే ఆరెస్సెస్ లో చేరాను అని గుర్తు చేసుకున్నారు. కార్యక్రమంలో బియంయస్ జాతీయ సంఘటన కార్యదర్శి సురేంద్ర, ఏబీవీపీ రాష్ట్ర నాయకులు, పూర్వ ఏబీవీపీ నాయకులు పాల్గొన్నారు.

---


## ఆర్యవైశ్య సమారాధన మహోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే అన్నా




అగ్ని న్యూస్, గిద్దలూరు: దసరా పండుగను పురస్కరించుకొని గిద్దలూరు శ్రీ వాసవీ కన్యాకాపరమేశ్వరి ఆలయం ఆధ్వర్యంలో కుసుమ హరనాథ మందిరంలో ఏర్పాటు చేసిన సమారాధన మహోత్సవంలో గిద్దలూరు శాసన సభ్యులు అన్నా రాంబాబు పాల్గొన్నారు. అనంతరం ఆలయంలో శ్రీ వాసవి మాత దర్శనం చేసుకొని ఆశీర్వదాలు పొందారు. అనంతరం ఆవరణలో ఏర్పాటు చేసిన తులాభారం కార్యక్రమంలో ఎమ్మెల్యే అన్నా పాల్గొన్నారు. మందిరం ఆవరణలో ఏర్పాటు చేసిన అన్న సమారాధన కార్యక్రమంలో ఎమ్మెల్యే అన్నా పాల్గొన్నారు.ముందుగా ఆలయ కమిటీ సభ్యులు, నిర్వాహకులు,ఎమ్మెల్యే అన్నాను ఘనంగా సన్మానించి భారీ గజమాలతో సత్కరించి ఆహ్వానం పలికారు.ఈ కార్యక్రమం లో పలువురు వైసీపీ నాయకులు, కార్యకర్తలు, ఆర్యవైశ్య ప్రముఖులు పాల్గొన్నారు.

---

## మద్యం సేవించి వాహనాలు నడిపితే కఠిన చర్యలు




### - సబ్ ఇన్స్పెక్టర్ మహేష్

అగ్ని న్యూస్, గిద్దలూరు: గిద్దలూరు పట్టణంలో స్థానిక కుమ్మారాం కట్ట సెంటర్ లో ఎస్ఐ మహేష్, డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహించి మద్యం సేవించి వాహనాలు నడిపిన వారికి జరిమానా విధించారు. మద్యం తాగి వాహనాలు నడిపితే అనర్థాలు తప్పవని ఆయన స్పష్టం చేశారు. మద్యం తాగి వాహనాలు నడుపుతూ పట్టుబడ్డ వ్యక్తులకు తాగి వాహనాలు నడిపితే కలిగే నష్టాల గూర్చి వివరించారు. మద్యం తాగి వాహనాలు నడిపి ఇతరుల మరణాలకు కారణం కారాదన్నారు. పోలీసులు చేసే వాహనతనిఖీలు కేవలం ప్రజల ప్రాణరక్షణ కోసమేనన్నారు. రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా మద్యం సేవించి వాహనాలు నడపడం వల్లనే జరుగుతున్నాయని అన్నారు. యువత మద్యం సేవించి వాహనాలు నడపవద్దని, తల్లిదండ్రులు కన్న కలలు కల్లలు చేయవద్దన్నారు.ప్రాణాలపై పట్టింపు ఉంటే ఇకనైనా మద్యం సేవించి వాహనాలు నడపవద్దని తెలిపారు.




Printed, Published & Owned by K.V.RAMANA RAO, APTEL 0548/01/1997 SV Printers - Markapur.(K.Rama Krishna- 9441533080/ 8309890844)